

భీమారం : పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



రామకృష్ణాపూర్ : రాజీవ్ చౌక్‌లో..

# ఘనంగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

- **కేక్‌లు కట్ చేసి సంబురాలు నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు**



చెన్నూర్ : ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్, అక్టోబర్ 18: చెన్నూర్ పట్టణంలో ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా ఖంరొద్దీన్, రుద్రబట్ల సంతోష్, మానికరౌతు శంకర్ పాల్గొన్నారు. చెన్నూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పట్టణంలోని సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు జాడి తిరుపతి, నాయిని సతీశ్, కొండపర్తి వెంకటరాజం, మానిశెట్టి శ్రీనివాస్, వేముల మహేందర్, పెండ్యాల లక్ష్మణ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



చెన్నూర్ : కేక్ కట్ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి

**భీమారంలో..**

భీమారం, అక్టోబర్ 18 : మండలంలోని బీఆర్ఎస్ కార్యలయంలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పటాకులు కాల్చారు. అనంతరం పోలంపల్లిలో అనాథాశ్రమంలో వేడుకలు నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు చెరుకు సరోత్తమారెడ్డి, సర్పంచ్‌లు గద్దెరాంరెడ్డి, దర్శనాల రమేశ్, గోదారి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు ఆత్కూరి రాము, పోడెటి రవి, జర్పుల రాజ్ కుమార్ నాయక్, వేముల శ్రీకాంత్ గౌడ్, వేముల ప్రణిత్ గౌడ్, కలగూర రమేశ్, రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి మధునయ్య తదితరులున్నారు.

**కోటపల్లిలో..**

కోటపల్లి, అక్టోబర్ 18 : ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ పుట్టినరోజు వేడుకలను కోటపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రబాకర్, బీఆర్ఎస్ చెన్నూర్ నియోకజవర్గ కో ఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పారుపల్లి గ్రామం సమీపంలోని భైరవ ఆలయం వద్ద వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గుర్రం రాజన్న, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

**రామకృష్ణాపూర్‌లో..**

రామకృష్ణాపూర్, అక్టోబర్ 18: ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదినం పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్ దగ్గర గల శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాజీవ్ చౌక్‌లో పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. 7వ వార్డు కౌన్సిలర్ పొలం సత్యనారాయణ ఆధ్వర్యంలో గాంధారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు పుల్లూరి సుధాకర్, జాడి శ్రీనివాస్, పొలం సత్యం, అనిల్‌రావు మాజీ ఎంపీటీసీ పుల్లూరి కల్యాణ్, నాయకులు గడ్డం రాజు , కుమార్, వేముల వెంకటేశం. ఓదెల సతీశ్, పందిన కృష్ణ, చంద్రకిరణ్, మెడపట్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్ : రాజరాజేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



రామకృష్ణాపూర్ :గాంధారి మైసమ్మ ఆలయంలో..

## తానిమడుగులో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

దండేపల్లి, అక్టోబర్18:దండేపల్లి మండలంలోని తానిమడుగు గ్రామంలో బుధవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలోకమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. లక్షెట్టిపేట సీఐ కృష్ణ గ్రామస్తులతో మాట్లాడారు. సీవిల్, సువిధ అప్లికేషన్ ఉపయోగం, ఎన్నికల్లో పాటించాల్సిన నియమ, నిబంధనలపై వివరించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజున ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న లక్షెట్టిపేట సీఐ కృష్ణ

## ఇంటి నుంచే ఓటు వేయచ్చు




అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోటపల్లి, అక్టోబర్ 18 : దివ్యాంగులు, 80 సంవత్సరాలు వయసు పైబడిన వారు ఓటు హక్కును ఇంటి నుంచే వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రకటించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోటపల్లి తహసీల్దార్ డీ మహేంద్రనాథ్ సూచించారు. కోటపల్లి రైతు వేదికలో ఫారం-12డీ పై బీఎల్వోలకు అవగాహన కల్పించారు. దివ్యాంగులు, 80 సంవత్సరాలు వయసు పై బడిన వారు ఓటు హక్కును ఇంటి నుండే వినియోగించుకునేందుకు ఫాంరం-12డీ నింపి ఇవ్వాల్సి ఉటుందన్నారు. ఓటరు నమోదుకు ఈనెల 31 చివరి తేదీ అని తెలిపారు. అనంతరం చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 100 శాతం పోలింగ్ నమోదయ్యేలా చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేశ్, డీటీ ఏ నవీన్, ఆర్ఐ రాజలింగు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్ యాప్ ద్వారా చెల్లించండి



అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు

భీమారం, అక్టోబర్ 18 : కరెంట్ చార్జీల బిల్లులు ఆన్‌లైన్ యాప్ ద్వారా చెల్లించాలని ఫోన్‌పే, గుగూల్ పే ఇతర యాప్స్ ఉపయోగించుకోవాలని చెన్నూర్ ఏడీఈ రవికుమార్ తెలిపారు. భీమారం మండల కేంద్రంలో ఆన్‌లైన్ యాప్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద నుంచే ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా కరెంట్‌బిల్లులను యాప్‌ల ద్వారా చెల్లించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కుమార స్వామి, ఏవో రత్నకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చెన్నూర్‌లో..**

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 18: విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించాలని కొమ్మెర ట్రాన్స్ కో ఏఈ భాస్కర్ అన్నారు. మండలంలోని ఆస్నాద్‌లో బుధవారం విద్యుత్ బిల్లుల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ప్రతి నెలా క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించేలా కృషిచేయాలని తెలిపారు. ఏ సమస్యలున్నా సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, లైన్‌మన్ సదానందం, జూనియర్ లైన్‌మన్ వేణు, సురేశ్, నాయకులు నరసింహాచారి, దాదా సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 18 : ప్రభుత్వ దసరా సెలవులు ప్రకటించినా కొన్ని పాఠశాలలు తరగతులు నిర్వహిస్తున్నాయంటూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం పట్టణంలోని నారాయణ పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ ఆదేశాలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్, రేగుంట క్రాంతి కుమార్, సల్మాన్, జాగిరి రాజేశ్, చేరాల వంశీ, పూరేళ్ల సతీశ్ తదితరులున్నారు.

## బాల్క ఫౌండేషన్ సాయం

రామకృష్ణాపూర్, అక్టోబర్ 18: రామకృష్ణాపూర్ పట్టణంలోని 20వ వార్డు పరిధిలోని సుభాష్ మార్కెట్ ఏరియాకు చెందిన నల్లాల మధునయ్య దశదిన కర్మ కార్యక్రమానికి బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని వార్డు కౌన్సిలర్ బీ అనిల్‌రావు బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మహిళా నాయకురాలు రెడ్డమ్మ పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న నాయకులు